నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
మంగళవారం | అక్టోబర్ 17, 2023 | www.navatelangana.com

రోడ్డుపై సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి



నవ తెలంగాణ- క్రిష్ణా

రోడ్డుపై సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తంగడిగి గ్రామస్తులు అన్నారు. మండల పరిధిలోని తంగడిగి గ్రామంలో మందుబాబులు రెచ్చిపోయి రోడ్లపై బాటిళ్ల ధ్వంసం చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా ఊరు చివర్లో ఉన్న పాఠశాల ఆవరణంలో మద్యం తాగి రోజు అక్కడక్కడ బహిరంగ ప్రదేశాల్లో మరియు రోడ్లపై బాటిళ్లను ధ్వంసం చేస్తున్నారని దీంతో గ్రామస్తులకు పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని వారన్నారు. వెంటనే ఇటువంటి వ్యక్తులపై పోలీసులు, అధికారులు నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



తగ్గిన కాంగ్రీ రేస్

ఎన్నికలకు ఆరు నెలలు ముందుగానే గెలుపు కోసం కార్యాచరణ మొదలుపెట్టిన కాంగ్రెస్ టికెట్ల తర్వాత చెప్పబడింది. ఇప్పటికే ఎనిమిది నియోజకవర్గాలలో అధిష్టానం అభ్యర్థుల ప్రకటన చేసింది. టికెట్ ఎంపికలో 30 సంవత్సరాలు క్రియాశీలకంగా పనిచేసిన మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డికి ఆశాభంగం కలిగింది. ముఖ్యంగా కొల్లాపూర్ నుండి టికెట్ ఆశించిన చింతలపల్లి జగదీశ్వరరావుకు సైతం నిరాశ మిగిలింది. పాతవారిని వదిలి సర్వే పేరుతో ఈ టీ వల్ల పార్టీలోకి చేరిన వారికి అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు బగ్గుమంటున్నారు. రెండు రోజుల్లో తన కార్యచరణ ప్రకటిస్తానంటున్న నాగం ఇప్పటికే బీఎస్పీ తో టచ్ లో ఉంటూ జగదీశ్వరరావు పోటీకి సిద్ధమవుతున్నారని తెలుస్తుంది.

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



- టికెట్ల కేటాయింపులో భగ్గుమన్న అసమతి
- నాగం ప్రభావం నాలుగు నియోజకవర్గాలపై
- సీనియర్ నాయకులు జగదీశ్వరరావు బీఎస్పీ వైపు మొగ్గు
- మరో రెండు రోజుల్లో నాగం కార్యాచరణ ప్రకటన
- ఎటు తేల్చుకోలేని కాంగ్రెస్ శ్రేణులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధిష్టానం ప్రకటించిన అభ్యర్థుల వ్యవహారం కాంగ్రెస్ మెడకు చుట్టుకుంటుంది. ముఖ్యంగా మహబూబ్ కు చెందిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉండి సీనియర్లకు అన్యాయం చేశారనే విమర్శలు వస్తున్నాయి. మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డితో రేవంత్ కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఎలాగైనా ఈసారి టికెట్ తనకే వస్తుందని నాగం భరోసాతో ఉన్నారు. అధిష్టానం నిర్ణయంతో ఆయన కంగు తిన్నారు. నాగర్ కర్నూల్ బదులు వనపర్తి ఇస్తామని ఆయనకు రాయబారాలు పంపారు. అయినా నాగం వెనక్కి తగ్గడం లేదు. నాగం వర్గీయులతో మంతనాలు జరిపి తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. చింతలపల్లి జగదీశ్వరరావు కొల్లాపూర్ నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తున్నారు. ఎన్నికల సమయానికి వచ్చేసరికి అతనికి టికెట్ నిరాకరించారు. దీంతో ఆయన తన అనుచరులతో బీఎస్పీలో చేయడానికి సిద్ధమవుతున్నారు. జగదీశ్వరరావుకు మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి అండదండలు ఉన్నాయి. నాగం జనార్ధన్ రెడ్డి వెనక్కి తగ్గకపోతే ఆయన ప్రభావం ఐదు నియోజకవర్గాలకు పైగా ఉంటుందని అధిష్టానం ఆందోళన వ్యక్తం చేస్తా ఉంది.

అత్యంత క్లిష్టంగా మారిన మహబూబ్‌నగర్, నారాయణపేట, దేవరకద్ర మక్తల్ ,జడ్చర్ల, వనపర్తి స్థానాలను నేటికీ ప్రకటించలేదు. ఇక్కడ నాయకులు నాయకులు అంటున్నారు. కాంగ్రెస్ నుంచి అనిరుద్ రెడ్డి ,ఎర్ర శేఖర్ పోటీపడుతున్నారు. మహబూబ్‌నగర్లో సంజీవ్ ముదిరాజ్, ఎంపీ వెంకటేష్ ఏన్నం శ్రీనివాస్ రెడ్డి ,మక్తల్ లో శ్రీహరి, సిద్దార్థ రెడ్డి ,శివకుమార్ రెడ్డి, ఎర్రశేఖర్ వనపర్తి లో చిన్నారెడ్డిలు పోటీ పడుతున్నారు.

కాంగ్రెస్లో ప్రచ్ఛన్నయుద్ధం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలతో ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది. కాంగ్రెస్ పార్టీ ఎదుగుతున్న సమయంలో టికెట్ల గొడవ తారాస్థాయికి చేరుకున్నది. కొన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గొడవల వల్ల టిఆర్ఎస్ అతి సునాయాసంగా గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కల్వకుర్తిలో సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. అచ్చంపేట నాగర్ కర్నూల్ వనపర్తి లోను ఇదే పరిస్థితి నెలకొంది. అధిష్టానం వచ్చి విభేదాలను పరిష్కారం చేయకపోతే కాంగ్రెస్ మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశాలు ఉన్నాయి.

ఎక్సైజ్ శాఖలో అధికారులను బదిలీ చేయాలి

- కాంగ్రెస్ పార్టీ అధికారం ప్రతినిధి హర్ష

నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఎక్సైజ్ శాఖలో దాదాపు 8 సంవత్సరాల నుండి ఒకే దగ్గర పనిచేస్తున్న అధికారులను వెంటనే బదిలీ చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ... ఎక్సైజ్ శాఖ అధికారులు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా ఉంటున్నారని, ఎన్నికల్లో అక్రమ మద్యం పంచడానికి ఈ శాఖను అధికార పార్టీ నేతలు ఉపయోగించుకుంటారని తెలిపారు.చట్ట ప్రకారం ఒక ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగులు రెండు, మూడు సంవత్సరాలు మాత్రమే ఉండాలని, కానీ ఈ శాఖలో మాత్రం ఏళ్లకు ఏళ్ళు ఒకే దగ్గర అధికారులు పాతుకు పోయారని అన్నారు. స్థానిక సి ఐ, ఎస్సై లు ఎనిమిదేళ్లుగా ఇక్కడే ఉంటు అధికార పార్టీ నేతకు అనుకూలంగా ఉన్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందన్నారు.ప్రస్తుతం ఎన్నికల్లో ఈ శాఖ వాహనాల్లో అధికార పార్టీ అభ్యర్థులు మద్యం, డబ్బులు పంచె అవకాశం ఉందని అన్నారు.ఈ విషయం మీద ఎన్నికల కమిషన్ కు పిర్యాదు చేస్తామని అన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ శాఖ మీద ద్రుష్టి సారించాలని చెప్పారు.ఈ సమావేశం లో ఎస్సి సెల్ అధ్యక్షులు సాయి బాబా,మీడియా ఇంచార్జీ సి జె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ అభ్యర్థిగా అవకాశం కల్పించండి

- మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి దరఖాస్తు చేసుకున్న మహ్మద్ వాజిద్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

రానున్న ఎన్నికల్లో మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకుడు మహ్మద్ వాజిద్ సోమవారం దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్ లోటస్ పాండ్ లోని వైఎస్సార్ తెలంగాణ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ పీఏసీ సభ్యుడు పిట్ట రాంరెడ్డికి దరఖాస్తు అందజేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్నానని, తనకు అసెంబ్లీ అభ్యర్థిగా ఎంపికచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రేపు ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ



నవతెలంగాణ- జడ్చర్ల

ప్రజా ఆశీర్వాద సభ ను విజయవంతం చేయండి జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు వల్లూరు వీరేష్. ఈ నెల18వ తేదీన జడ్చర్లలో ఎమ్మెల్యే డా.సి.లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించే సీఎం ప్రజా ఆశీర్వాద భహిరంగ సభను విజయవంతం చేయాలని జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు వల్లూరు వీరేష్ తెలిపారు గత మూడు రోజులుగా వివిధ గ్రామ యువకులను కలవడం జరిగిందని ఈరోజు గొల్లపల్లి,అల్వాన్ పల్లి,కుర్వగడ్డపల్లి,తంగెళ్ల పల్లి,గుట్టకాడి పల్లి, గ్రామాలలో యూత్ వింగ్ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ సభను మండలంలోని యువకులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యువత ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, ప్రచార కార్యదర్శి సతీష్ నాయక్,కార్యవర్గ సభ్యులు శంకర్ మల్లేష్, సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి,గ్రామాల ఉప సర్పంచ్ లు సత్యం, శేఖర్,మాజీ ఎంపీటీసీ అంజమ్మ,యువత అధ్యక్షులు చెన్నకేశవులు, జంగయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేస్తున్న పార్టీలకు

గుణపాఠం తప్పదు

- మాదిగలు ప్రాణ బిక్ష పెడితే కేసీఆర్ జైల్లో పెట్టిండు
- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ
- మిడ్జిల్ మండలంలోని మల్లాపూర్, బోయిన్పల్లి గ్రామాలలో పాదయాత్ర కొనసాగింపు



నవ తెలంగాణ - మిడ్జిల్

మాదిగలను మోసం చేస్తున్న పార్టీలకు గుణపాఠం తప్పదు అని ఎస్సీ వర్గీకరణకు బీజేపీ ,కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పార్టీలు గత 10 సంవత్సరాల నుండి వర్గీకరణ చేస్తామని ఎన్నికల అప్పుడు హామీలు ఇస్తూ మాదిగ మాదిగ ఉపకులాలను అన్ని పార్టీలు మోసం చేస్తున్నాయని మాదిగ మాదిగ ఉపకులాలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు తప్ప న్యాయమైన డిమాండ్ అయినా ఎస్సీ వర్గీకరణ పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడంలో అన్ని పార్టీలు విఫలం చెందాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్ని పార్టీల తీరిపై మండిపడ్డారు. మాదిగ విశ్వరూప పాదయాత్రలో భాగంగా సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా గుడి గాని పల్లి గ్రామం నుండి పాలమూరు జిల్లా మిడ్జిల్ మండలంలోని మల్లాపూర్, బోయిన్పల్లి గ్రామాలలో పాదయాత్ర కొనసాగింది అనంతరం బోయిన్పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు అవుతున్న నేటికీ పార్లమెంటులో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలను చట్టబద్ధత కల్పించిన ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నవంబర్లో జరిగే చివరి పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో మాదిగల సత్యమిటో కేంద్ర ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ సమస్యలు ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వానికి లేక రాయించాలని డిమాండ్ చేశారు. గత 29 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని నేటి వరకు కూడా ఏ ఒక్క పార్టీ కూడా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడంలో పోరాటం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ మాదిగ ఉపకులాలకు కేసీఆర్ కుటుంబం రుణపడిందని, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దళితున్నే ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దళితులను మోసం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తే నిమ్మరసం ఇచ్చి కాపాడితే నెల రోజులు జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. నవంబర్లో జరిగే పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే హైదరాబాద్ నడిబొడ్డున మాదిగల సత్యమిటో అన్ని పార్టీలకు సూపిస్తామని హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ పాదయాత్రకు డప్పు వాయిద్యాలతో పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు టైగర్ జంగయ్య మాదిగ, వీరస్వామి మాదిగ, విజయ్ కుమార్ మాదిగ, మబ్బు సాయిల్ మాదిగ ,బాలరాజు, కరాటి శ్రీను మాదిగ , సుభాష్ మాదిగ గణేష్ మాదిగ గుడియానిపల్లి సర్పంచ్ రజిత కృష్ణయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పారదర్శకతకు మీడియా సహకరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను వనపర్తి జిల్లాలో పారదర్శకంగా నిర్వహించేందుకు మీడియా తనవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ కోరారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ ఈ ఎస్ ఎం తిరుపతి రావు తో కలిసి మీడియా సమావేశం నిరహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఇప్పటి వరకు చేపట్టిన చర్యలు, ఇంకా రాబోయే రోజుల్లో చేపట్టనున్న అంశాలపై మీడియా ప్రతినిధులకు వివరించారు. ఎన్నికలు పారదర్శకంగా జరగాలంటే మీడియా కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. మీడియా సెంటర్ లో కల్పించిన మౌలిక సదుపాయాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ బాధ్యతలు, మీడియా బాధ్యతలను కలెక్టర్ ఒక్కొక్కటిగా వివరించారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన యువత ఇంకా ఎవరైనా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోలేకుంటే ఇప్పటికైనా అవకాశం ఉందని, నామినేషన్ ఉపసంహరణ తేదీన వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దివ్యాంగులు , 80 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారికి అవసరం అనుకుంటే, ఇంటి నుండి రాలేని వారికి ఫారం 12 డి బి.ఎల్. ఒ ల ద్వారా ఇవ్వడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న వారికి వారి ఇంటివద్దనే ఓటు వేసే విధంగా అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే ఫిర్యాదు చేసేందుకు సి విజిల్ యాప్ అందుబాటులో ఉందన్నారు. సి. విజిల్ యాప్ ఎలా పనిచేస్తుందో ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. 1950 రోల్ ఫ్రీ లేదా గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలకు ప్రచారం చేసుకునేందుకు అందరికీ సమాన అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ముందస్తు అనుమతి ఇచ్చేందుకు యం.సి.సి. అదేవిధంగా యం.సి .యం.సి. సర్వసిద్ధంగా ఉందని తెలిపారు. సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారామ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా స్టాఫ్ రిపోర్టర్లు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్త నాటకంతో ప్రజల ముందు కేసీఆర్

- 6 గ్యారెంటీలే కాంగ్రెస్ కి అధికారం
- మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కొత్త నాటకంతో ప్రజల ముందుకు వస్తున్నారని మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము ఆరు గ్యారంటీ పథకాలు ప్రకటిస్తే బిఆర్ ఎస్ నేతలు ఇవి అమలు సాధ్యం కానీ పథకాలు అని, వీటికి బడ్జెట్ సరిపోదు అని చెప్పిన వాళ్ళు మరి ఇప్పుడు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు.ఫైనాన్స్ మినిస్టర్ హరీష్ రావు దీనికి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏది చెప్పిన కచ్చితంగా చేసి చూపుతుందని, కర్ణాటకలో తాము ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలిపారు.బి ఆర్ ఎస్ పార్టీ అంటే కేవలం నలుగురు మాత్రమేనని, కాంగ్రెస్ అంటే ప్రజల పార్టీ అని చెప్పారు.దేశం లో తాము విప్లవత్మకాంమైనా మార్పు తెస్తామని అన్నారు.బి ఆర్ ఎస్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే ఇప్పటికి నెరవేర్చలేదని కొత్తగా మరిన్ని పథకాలతో ప్రజలను మోసం చేయడం కోసమే బిఆర్ఎస్ హామీలు ఇస్తోందని ఎద్దేవా చేశారు.గత ఎన్నికల్లో ఇచ్చిన దళితుల కు మూడు ఎకరాలు భూమి, నిరుద్యోగ భృతి, ప్రతి పేదవాడికి ఇల్లు, రైతులకు రుణ మాఫీ ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికి గ్రామాల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు ఇంకా ఉన్నవని,.. మీరు కట్టిన రెండు పడకల ఇండ్లు ఎక్కడ ఉన్నవని ప్రశ్నించారు.మీరు కేవలం మీ పార్టీ వాళ్లకె మాత్రమే ప్రభుత్వ పథకాలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రము లో ఇప్పటికి ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వని దౌర్భాగ్యం కేసీఆర్దని,.. ఆహార భద్రత విషయంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. పేదల మీద ఈ పార్టీకి ప్రేమ లేదు.. వారి కడుపు నింపాలనే ద్యాస వీళ్లకు లేదు అన్నారు. కార్పొరేట్ వైద్యం పేదలకు అందించిన ఘనత ఉద్యోగులు కేసీఆర్ మాయ మాటలకూ మోసపోరాదని సూచించారు.బి ఆర్ ఎస్ గత మ్యానిపెస్టోలో చెప్పిన కేజీ టు పి జి ఉచిత విద్య ఏమైంది అని అడిగారు. రాష్ట్రములో ఉన్న ప్రభుత్వ బడులను మార్పు చేసి నాణ్యమైన విద్యను అందించాలని గుర్తు చేశారు.గురు కులాలకు ఇప్పటికి సొంత భవనాలు లేవని,ఉద్యోగాల కల్పనా మీద ఇప్పటికి స్పష్టత లేదని,నిస్సిగ్గుగా అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. తాము మేనిపెస్టో లో చెప్పిన విదంగా అధికారంలో కి వచ్చిన వెంటనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. జర్నలిస్టులను మోసం చేసిన ఘనత కేసీఆర్ ది... కనీసం వాళ్లకు అక్రీడేషన్ కార్డులు కూడ ఇవ్వలేదు అన్నారు. ఈ సమావేశం లో సీనియర్ నాయకులు ఎస్ వినోద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్రుల నాగరాజు, సిరాజ్ ఖాద్రి,సి జె బెనహర్,జె చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్యారాసూట్ నాయకులు గేలిసిన తర్వాత పార్టీలో ఉంటారా.! : నాగం



పెద్దకొత్తపల్లి : ప్యారాసూట్ నాయకులు ఎప్పుడు ఏ పార్టీ మారేది తెలియదని గెలిచిన తర్వాత మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మరికల్ గ్రామ సమీపంలో ఉన్న చింతలపల్లి జగదీశ్వరరావు గెస్ట్ హౌస్ లో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం చింతలపల్లి జగదీశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఎన్నికల ముందు టిఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన వారికీ కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించడానికి ఆయన తప్పు పట్టారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అని మరిచి, ప్రాంతీయ పార్టీ అయినా టిఆర్ఎస్,పార్టీల ప్రవర్తిస్తున్నదని రేపు ప్రజల్లోకి ఏ ముఖం పెట్టుకొని వెళ్లి సమాధానం ఇస్తారని ఆయన మండిపడ్డారు.కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ ఒక్కటే అని రాష్ట్ర నాయకత్వం ప్రజలకు మంచి సమాచారాన్ని అందిస్తున దాన్ని ఆయన అన్నారు.ఈ పారాషఉట్ నాయకులు గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీలోనే ఉంటామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలలో మరొక్కటి ఏడో గ్యారెంటీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని గ్యారెంటీ తీసుకున్నారా అని రాష్ట్ర నాయకత్వం పై ఆయన మండిపడ్డారు. అనంతరం చింతలపల్లి జగదీశ్వర్ రావు మాట్లాడుతూ ఇన్నాళ్ల కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించాను. కానీ కొల్లాపూర్ నియోజకవర్గం లో అంత రెడీ చేశాక ఒక ప్యారాసూట్ నాయకుడికి సర్వే రిపోర్టులను పక్కకు పెట్టి రేవంత్ రెడ్డి తన సొంత నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీ సీటును కేటాహించడన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని, తెలిపారు.కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి ఉంటున్న అని కార్యకర్తలు నాకు బలగం మరియు బలం అని ఆ కార్యకర్తలంతా నా వెంటే ఉన్నారని ఆ బలాన్ని నా బలగాన్ని ఎన్నికల్లో నిరూపిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర,జిల్లా, తాలూకా,మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు జగదీశ్వర్ రావు అభిమానులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
మంగళవారం అక్టోబర్ 17, 2023 www.navatelangana.com

మంత్రి ఎన్నికల ఖర్చుకు రూ.లక్ష అందజేత

నవతెలంగాణ -వనపర్తి



రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎన్నికల ఖర్చు నిమిత్తం టీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ రూ.లక్ష చెక్కు రూపంలో సోమవారం వనపర్తి పట్టణ బీఆర్ఎస్ ముఖ్యనేతల సమావేశంలో అందజేశారు. ఈ ఎన్నికల్లో నామినేషన్ ఇతర అవసరాల కోసం ఈ మొత్తం వాడుకోవాలని, వనపర్తి అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న మీ కోసం ఈ 41రోజులు దీక్షతో పనిచేసి ప్రజలను ఒప్పించి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషిచేస్తామన్నారు.

సగర కార్పోరేషన్ ఏర్పాటుకు సహకారం

• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ -వనపర్తి

సగర కార్పొరేషన్ ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రాజపేట సమీపంలో ఏర్పాటు చేసిన తాపీ మేస్త్రీలు, సగరుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సహకార యూనియన్ రాష్ట్ర సభ్యులు మోదాల పురుషోత్తం, సగర సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సాగర కార్పొరేషన్ను సాధించుకుందామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తులు, ఉపాధులు మారుతున్నాయన్నారు. అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి తోడ్పాటు అందిస్తామన్నారు. సగరుల చేతుల్లోనే ఆకర్షణీయమైన కట్టడాల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ మధ్యకాలంలో ఉపాధి కోసం ఇతర కులాల వారు కూడా నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారన్నారు. రాబోయే ప్రభుత్వంలో సగరుల సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీర్ల విష్ణుసాగర్, సగర సంఘం నాయకులు ఆర్బీ అంజనేయులు, చిలుక సత్యం, పోతులపల్లి రాజు, మురళీసాగర్, గోవర్ధన్ సాగర్, పల్లె సత్యనారాయణ పాల్గొన్నారు.

సాగు, తాగునీళ్లు రాకతో తెలంగాణ ఘనవిజయం

–రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ–వనపర్తి

తాగు, సాగునీళ్ల రాకతో తెలంగాణ ఘనవిజయం సాధించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఖిల్లాఘణపురం మండలం గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి నిరంజన్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే వందేళ్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పునర్నిర్మాణం కోసమే తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. 60, 70 ఏళ్లలో ఎదుర్కొన్న అవస్థలు తొలగించే వ్యవస్థ కోసం పునర్నిర్మాణం చేపట్టామన్నారు. ప్రజల ప్రధానమైన సమస్యలను తీర్చుకుంటూ వచ్చామన్నారు. ఒకప్పుడు తాగునీళ్ల కోసం బోర్లు, బావులు, బోరింగుల చుట్టూ తిరిగిన దుస్థితి ఉండేదని, ఆ సమస్యను పూర్తిగా రూపుమాపామన్నారు. నీటి కోసం పడ్డ కష్టాలను రూపుమాపడానికి ఇంటింటికి నల్లా నీళ్లు తెచ్చామన్నారు. దీక్షగా పనిచేసి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి సాగునీటి కష్టాలను తీర్చామన్నారు. కాల్వలు లైనింగ్ చేసి సాగునీటి వ్యవస్థను ఆధునీకరిస్తామన్నారు. పదేళ్లలో ఏం అభివృద్ధి జరిగిందో ప్రజల కళ్ల ముందున్నదన్నారు. నాయకులు 41రోజులు బీఆర్ఎస్ మండల దీక్షలా పనిచేయాలన్నారు. పూర్తి సమయం కేటాయించి పనిచేసి గెలుపు కోసం కృషిచేయాలన్నారు. కార్యకర్తలు స్వంత పనులు చూసుకుంటూ వీలున్నప్పుడు పార్టీకి సమయమివ్వాలన్నారు. భగవంతుడి ఆశీస్సులు తీసుకున్నామని, ప్రజల ఆశీస్సుల కోసం అందరం కృషిచేయాలన్నారు.

క్రీడల్లో రాణించాలి : కలెక్టర్



మరికల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం మండలకేంద్రంలో అక్టోబర్ 13న ప్రారంభమైన తొమ్మిది వచనం స్థాయి క్రీడా పోటీలు బహు మతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డుతూ ఆటలతో ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని అన్నారు. సోమవారం మరికల్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో గత మూడు రోజులుగా 13 నుంచి 16 వరకు జరిగిన 9వ జోనల్ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న 935 మంది విద్యార్థినులకు శు భాకాక్షలు తెలిపారు. 21 ఈవెంట్స్‌లలో మూడు క్యాటరింగ్‌గా నిర్వహించిన ఈ పోటీలలో బాలికలు అత్యంత ప్రతిభను కనబర్చారని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

వాహనాల తనిఖీ

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతం ఆదేశాల మేరకు.. సోమవారం జిల్లా పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. జలల్ పూర్ చెక్ పోస్ట్ వద్ద పోలీసు అధికారులు నిర్వహించిన వాహనాల తనిఖీలో కళ్ల అశోక్ గౌడ్ బాజేపల్లి గ్రామం గుర్మిట్కాల్ మండల్, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి వద్ద రూ.1,13,500లకు ఎలాంటి పత్రాలు లేనందున పట్టుకొని గ్రీవియన్స్ కమిటీ ముందు హాజరు పరచడం జరుగుతుందని సీఐ రవిబాబు తెలిపారు. దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో కానుకుర్తి చెక్ పోస్ట్ దగ్గర ఎస్సై శ్రీనివాసరావు, పోలీస్ సిబంది వాహనాలు తనిఖీలు నిర్వహించగా ఒక మోటార్ సైకిల్‌లో రూ.1,57,000లు పట్టుకొని సీజ్ చేసి గ్రీవియన్స్ కమిటీ ఎదుట హాజరు పరచడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. మద్దూర్ స్టేషన్ పరిధిలో మద్దూరు శివారులో సీఐ జనార్దన్ , ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో అయ్యవారిపల్లి బాల్‌రెడ్డి, దూదేపల్లి చెందిన వ్యక్తి వాహనంలో రూ.2 రెండు లక్షలు తీసుకువెళ్తుండగా పట్టుకొని వాటికి సంబంధించిన సరైన రసీదు లేకపోవడంతో సీజ్ చేసి గ్రీవియన్స్ కమిటీ ముందు హాజరు పర్చనున్నట్లు తెలిపారు.

మరికల్ : మండల కేంద్రంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మండలకేంద్రంలో విస్తృతంగా వాహనాల తనిఖీలో భాగంగా ఆత్మకూరు ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. మహబూబ్‌నగర్ నుంచి నర్వ వెళ్తున్న వెంకటరాజు చెందిన వ్యక్తి రూ.3 లక్షలు, దేవరకద్ర నుంచి రైచూర్ వెళ్తున్న, ఎం శ్రీశైలం కారులో రూ.50,500లు పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. డబ్బు, మద్యం పట్టుకొని సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని తెలిపారు. మరికల్ ఎస్సై పోలీస్ సిబ్బంది ఆత్మకూర్ ఎక్స్ రోడ్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుంటే ఎలిగండ్లకు చెందిన మల్లే శేఖర్‌గౌడ్ ఆటోలో మరికల్ నుంచి ఎలిగండ్లకు రెండు కాటన్ లలో రూ.19,000/–ల విలువజేసే లిక్కర్ తీసుకెళ్తుంటే పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అభ్యర్థులకు మెడికల్ టెస్టులు

నారాయణపేట టౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. కానిస్టేబుల్ రాత పరీక్షలో నారాయణపేట జిల్లా నుంచి ఎంపికైన 197 మంది కానిస్టేబుళ్లకు ఈ నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మెడికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన నోడల్ అధికారి అదనపు ఎస్పీ నాగేంద్రుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కానిస్టేబుల్ అభ్యర్థులు మెడికల్ పరీక్షలకు వచ్చే సమయంలో రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, మెడికల్ పరీక్ష రుసుం రూ. 500 లు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తమ వెంట తీసుకొని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉదయం 9గంటలకు చేరుకోవాలని పేర్కొన్నారు. మిగతా సమాచారం కోసం సెల్ నంబర్ 9985890808 డీపీఓ సీనియర్ అసిస్టెంట్ ప్రణీత్ కుమార్‌ను సంప్రదించాలని కోరారు.

అన్నపూర్ణాదేవి ఆలయంలో అన్నదానం

వనపర్తి : వనపర్తి పట్టణంలో వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు కలకొండ భాగ్యలక్ష్మి ప్రధాన కార్యదర్శి అనంత ఉమావతి, కోశాధికారి గుబ్బ మాధవి, అదనపు ప్రధాన కార్యదర్శి కొండూరు మంజుల, కొంపల శ్రీలక్ష్మి సెక్రెటరీ ఆకుతోట సుప్రియ ఆర్యవైశ్య మహిళలు సోమవారం అలంకరించారు. ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గోనూరు యాదగిరి, పట్టణ అధ్యక్షులు ఆకుతోట దేవరాజ్, యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్, కోశాధికారి దాచ శివకుమార్, కొత్త రామకృష్ణ పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పెబ్బేరు : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

బంగారం షాపులో చోరీ కేసు నమోదు

నవతెలంగాణ– పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న మల్లికార్జున జువెలరీ షాప్‌లో చోరీ జరిగినట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. సోమవారం వెంకటేష్‌కు చెందిన బంగారం దుకాణంలో వెనుక భాగంలో ఉన్న తలుపు గొళ్లెం తీసి మూడు తులాల బంగారు ఉంగరాలను గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లు ఎస్సై తెలిపారు. వాటి విలువ రూ.75వేలు ఉంటుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పోలింగ్ బూతులు పరిశీలన

నవతెలంగాణ – ఊరుకొండ

మండలంలోని ఇప్పపహాడ్, జకినాలపల్లి, రామ్‌రెడ్డిపల్లి, బొమ్మరాశిపల్లి, జగబోయినపల్లి గ్రామాలల్లో సోమవారం పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఓటర్లకు ఇలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలో చేసే ఖర్చులపై ఎక్స్పెండిచర్ కమిటీ సమావేశం

నవతెలంగాణ–వనపర్తి



కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధ్యక్షతన ఎన్నికలలో చేసే ఖర్చులపై ఎక్స్పెండిచర్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన ఓటరు నమోదు కోసం ఫారం–6, ఓటు షిఫ్టింగ్‌ల కోసం ఫారం–8 ఈనెల 31 వరకు సమయం ఉన్నందున నూతన ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఓటర్ కార్డులు డిస్ట్రిబ్యూషన్ కొనసాగుతుందని సూచించారు. ఎన్నికల సమయంలో పీడబ్ల్యూడీ వారికోసం, 80 సంవత్సరాలు పైబడిన వారి కోసం ఇంటి వద్దనే ఓటు వేసే సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు సూచించారు. వనపర్తి జిల్లాలో ఎన్నికలను ప్లాస్టిక్ రహితగా జరిగేలా ప్రతి ఒక్క రాజకీయ పార్టీ సహకరించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు, ఎన్నికలలో నిలబడే అభ్యర్థుల ప్రచార ఖర్చులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌పి టీమ్స్ తిరుగుతుంటారని, వారు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంసీసీ పకడ్బందీగా అమలయ్యేలా తనిఖీలు నిర్వహిస్తుంటారన్నారు. ఎవరి వద్దనైనా అనుమానాస్పదంగా 50వేలకు మించి ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు ఉంటే డబ్బును వారు సీజ్ చేస్తారన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో చేస్తున్న ఖర్చులలో భాగమైన పార్టీ సమావేశాల ఖర్చులు, డిజిటల్ స్క్రీన్లు, ఫ్లెక్సీల ఏర్పాటు తదితర ఖర్చులు, ఫర్నిచర్, టెంట్ హౌస్ సామాగ్రి, మైక్ స్పీకర్స్, ఎన్నికల్లో క్యాంపెయిన్ మెటీరియల్స్ కు అయ్యే ఖర్చులు, ఎన్నికల ప్రచారంలో భాగంగా వాడే వాహనాలు, సమావేశాల్లో కార్యకర్తల భోజనాల ఖర్చులు వివిధ విభాగాల వారీగా అయ్యే ఖర్చుల ఎక్స్పెండిచర్రీ కమిటీ నిర్ణయించిన రేట్లును వివరించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన రేట్ల ఆధారంగా విభాగాల వారీగా వివరించారు. ఎన్నికలలో అయ్యే ఖర్చులను ఎక్స్పెండజరీ కమిటీ నిర్ణయించిన మార్కెట్ రేట్లను అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించి వారి ఆమోదం తీసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో ఏ చిన్న ఖర్చైనా అది నమోదవుతుందని, దానిని ఎక్స్పెండిచర్ కమిటీ నమోదు చేస్తుందని సూచించారు. కావున అన్ని రాజకీయ పార్టీ నాయకులు చేసే ఖర్చులు ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రచారానికి కావలసిన అనుమతుల కోసం ఎన్నికల సంఘం ఇచ్చిన సువిధ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లోనే అందుతాయని రాజకీయ పార్టీ అభ్యర్థులు తమ లాగిన్ ద్వారా అందులో తమకు కావలసిన మైక్ స్పీకర్, సమావేశాలకు సంబంధించిన అనుమతులు ఈ యాప్ ద్వారా అప్లై చేసుకుంటే కలెక్టరేట్ కార్యాలయం నుండి అనుమతులు ఆన్‌లైన్ ద్వారా లభిస్తాయని సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఏర్పడితే సి విజిల్ యాప్ ద్వారా పౌరులు ఎవరైనా లైవ్ లొకేషన్ నుండి ఫోటోలు, వీడియోలు తీస్తూ తమ ఫిర్యాదులను సి విజిల్ యాప్ ద్వారా అందిస్తారని, ఇది ప్రతి పౌరునికి అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఎన్నికల ఆర్ఓ ఎస్.తిరుపతి రావు, నోడల్ ఆఫీసర్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులు, బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం), టీడీపీ, బహుజన్ సమాజ్ పార్టీ, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసే ఎన్నికల మ్యానిఫెస్టో

• రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి



నవతెలంగాణ–వనపర్తి

రాష్ట్ర ప్రజలను మోసం చేసేలా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ఉందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి సోమవారం ప్రకటనలో విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి ప్రజలను మోసం చేయడం కోసం ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. గతంలో 2018 సంవత్సరంలో ఎన్నికల ముందు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు చాలామందికి రుణమాఫీ కాలేదన్నారు. 2018 సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పడిన వెంబడే రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విడతలవారీగా 25వేలు, 50వేలు, 75వేలు చేస్తామని సీఎం కేసీఆర్ మాట మార్చారన్నారు. 2018 సంవత్సరంలో రైతులు రుణాలు తీసుకొని కేసీఆర్ మాటలు నమ్మి రుణాలు రెన్యువల్ చేయించక రైతుల సిబిల్ స్కోర్ పడిపోయి అధిక వడ్డీలు కట్టవలసి వస్తుందన్నారు. నేటి వరకు రైతులకు చాలామందికి రుణాలు మాఫీ కాక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఇప్పుడు కొత్తగా ఎన్నికల స్టంట్‌గా రైతుబంధు ఒక ఎకరాకు 16వేలు విడతల వారీగా ఇస్తానని, గ్యాస్ సిలిండర్ రూ.400లకు ఇస్తానని అమలు కానీ హామీలను ప్రకటిస్తూ రైతులను మామూలు జనాలను మూడవసారి మోసం చేయాలని చూస్తున్నారన్నారు. కానీ గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయక చాలామంది యువకులు ఉద్యోగాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు నెలవారీగా జీతాలు రాక మామూలు ఉద్యోగస్తులు చాలా దీనస్థితిలో ఉన్నారన్నారు. బీసీ కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించినా, అది బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చి మామూలు జనాలను మోసం చేశారన్నారు. నిన్న ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యం ఇస్తానని చెప్పడం కేసీఆర్ మోసానికి పరాకాష్ట అన్నారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధర సన్న వడ్లు వేస్తే రైతులు నష్టపోవాల్సి వస్తుందని, రైతులకు మద్దతు ధర ప్రస్తావనే లేదన్నారు. గతంలో సీఎం కేసీఆర్ రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తామని ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం రైతులకు మద్దతు ధర ప్రకటించక ఎరువుల ధరలు నిత్యవసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ విపరీతంగా పెంచి మామూలు జనాలను నడ్డి విరుస్తున్నదన్నారు. ప్రజలు దీన్ని గమనించి ఇప్పటికైనా రైతులకు రైతు కూలీలకు కార్మికులకు న్యాయం చేసే సరైన వ్యక్తికే మన విలువైన ఓటు వేయాలని నియోజకవర్గ ప్రజలకు వనపర్తి జిల్లా రైతు సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు.

సంక్షేమం కోసం బీఆర్ఎస్ పథకాలు

• ఎంపీపీ, జడ్పీటీసీలు



నవతెలంగాణ –మదనాపురం

తెలంగాణాలో కేసీఆర్ చేపట్టిన పథకాలు ప్రజా సంక్షేమానికి ఎంతో తోడ్పడతాయని ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో పథకాలను వివరించి మాట్లాడారు. రైతు బంధు, మహిళలకు చేయూత నిచ్చి, భీమతో కుటుంబాలకు చేయూతనిచ్చి కేసీఆర్ అండగా ఉంటే ఇతర పార్టీల వారు వాటిని డబ్బింగులు కొడుతూ యాక్షన్లకు తెర లేపడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ జాడల్లో నడుస్తున్న మేనిఫెస్టోలను ఇతర పార్టీలు డబ్బింగులు కొట్టి బురద చల్లే విధానాన్ని ప్రజలు నమ్మరన్నారు. సంక్షేమానికి పునాదులు వేసి అభివృద్ధిని నడిపిన బీఆర్ఎస్‌కు ప్రజాభిమానాలు తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, సీనియర్ నాయకులు నాగన్న యాదవ్, గోపి స్వామి, వాసి రెడ్డి, సత్యం యాదవ్, మనోజ్ కుమార్, రవికుమార్, సత్యం యాదవ్, వెంకటేష్ యాదవ్, వెంకట్ స్వామి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం : ఎస్పీ

నవతెలంగాణ– వనపర్తి

మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయ పడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ఇప్పటి వరకు 53 ఫిర్యాదులు రాగా 4.ఎఫ్ ఐఆర్‌లు 38 పిట్టీ కేసులు ఐనవి 105 అవేర్నెస్ తదితరవాటిపై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ నెలలో 10 ఫిర్యాదులు రాగా 15మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. నేరుగా సంప్రదించలేని వారు 6303923211 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లి"పోలీస్ ఫ్లాగ్ డే "సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31వ (తేది :21- 10- 2023 నుండి 31 -10 -2023) వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు. ఆన్‌లైన్‌లో **https://forms.gle/b7bejvzfo6j29Vuz** ఈ వెబ్ సైట్ ద్వారా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈనెల 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో "పోలీస్ అమరవీరుల సంస్మరణలో ఘనంగా నివాళులు అర్పిస్తూ "స్మృతి పరేడ్", "పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు.

డ్రైవర్ అంజి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ– పెబ్బేరు

గత ఐదు సంవత్సరాలుగా తోమాలపల్లికి చెందిన అంజి, రామాపురం గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్ గా కొనసాగుతూ, గ్రామంలో ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా, మర్యాదపూర్వకంగా ఉండి, ప్రతి ఒక్కరి మన్ననలు పొంది సోమవారం అకాల మరణం చెందారు. అంజి కుటుంబానికి మానవతా దృక్పథంతో రామాపురం గ్రామ ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లు, మిత్రులు అందరూ కలిసి రూ.31వేలు ఆర్థిక సహాయం చేసి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు.

డీఎస్పీకి ఘన సత్కారం

నవతెలంగాణ –మదనాపురం



జోగులాంబ గద్వాల జిల్లా డీఎస్పీగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును మదనాపురం మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు వడ్డే రాములు అధ్వర్యంలో మండల నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సత్కరించి శు భా కాంక్షలు తెలిపారు. అనంతరం పలు విషయాలపై మాట్లాడుకున్నారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షులు బక్షి హనుమాన్ రావ్, మండల నాయకులు వాకిట సత్యం, అక్కల మహదేవన్ గౌడ్, రాజవర్ధన్ రెడ్డి ఉన్నారు.

మద్యం పట్టివేత కేసు నమోదు

నవతెలంగాణ– పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన రాజు కిరాణం దుకాణంలో మద్యం పట్టుకున్నట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. సోమవారం అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా సుమారు 15లీటర్ల మద్యం విలువ రూ.4,300 ఉంటుందని వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు.

రేవల్లి : ఎన్నికల కోడ్ నేపథ్యంలో సోమవారం మండల పోలీసులు విస్తృత తనిఖీల భాగంలో రేవల్లి గ్రామానికి చెందిన నరారి శ్రీను బెల్ట్ షాపులో 13.9 లీటర్ల మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివకుమార్ వెల్లడించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అక్రమంగా మద్యం తరలిస్తున్న శ్రీను కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు. ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ ఎన్నికల కోడు నిబంధనలు అమలులో ఉండడంతో మద్యం, డబ్బులు అక్రమంగా తరలిస్తే, ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవంటూ పట్టణ ఎస్ఐ శివకుమార్ హెచ్చరించారు.

ఎస్సీ వర్గీకరణ కోసం.. మనజాతి ఏకం కావాలి

• ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ – ఊరుకొండ

ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న ఉద్యమంలో మన జాతి బిడ్డలంతా ఏకం కావాలని, మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకొని రాజకీయ పార్టీలన్నీ తీరని అన్యాయం చేస్తున్నాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపడుతున్న విశ్వరూప మహా పాదయాత్ర ఊరుకొండ మండలంలోని గుడిగానిపల్లి నుండి మిడ్జిల్ మండలంలోని బోయిన్‌పల్లి మీదుగా జగబోయిన్ పల్లికి చేరుకుంది. దిగబోయినపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో మన జాతి బిడ్డలంతా ఏకం కావాలని, ఐకమత్యంతో పోరాడితేనే అనుకున్నది సాధించగలుగుతామన్నారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం పాదయాత్ర జగబోయిన్ పల్లి నుండి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మాదాయిపల్లికి చేరింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అండ్ ఎంఎస్‌పి ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, జిల్లా అధ్యక్షులు రాజు మాదిగ, సీనియర్ నాయకులు వీరస్వామి మాదిగ, కరాటే శ్రీను, మల్లేష్, వినోద్, సర్పంచ్ రజిత, కృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ –మదనాపురం

మండలంలోని తిర్మలాయపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలకిష్టన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జల నాగన్న నాయకులతో కలిసి బాలకిష్టన్నను పరామర్శించారు. వైద్య చికిత్సలపై అడిగి తెలుసుకున్న అనంతరం ఆర్థిక సహాయం చేసి ధైర్యానిచ్చారు. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, నాయకులు రాములు, గట్టన్న, రాములు,శేషన్న, శ్రీనివాస చారి, మన్యంకొండ ఉన్నారు.

డీఎంహెచ్ఓగా జయచంద్ర మోహన్

నవతెలంగాణ –వనపర్తి

వనపర్తి జిల్లా డీఎంహెచ్ఓగా జయచంద్ర మోహన్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. జయచంద్ర మోహన్ 1998లో నవాబుపేట పీహెచ్‌సీలో జూన్ మాసంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. 2004లో ప్రమోషన్ రావడంతో హైదరాబాదులో వైద్య శాఖలో విధులు నిర్వహించారు. అనంతరం 2017లో నారాయణపేట జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓగా బాధ్యతలు చేపట్టి 2019 వరకు కొనసాగారు. నారాయణపేటలో 2019 నుంచి 21 వరకు ఇన్చార్జి డీఎంహెచ్ఓగా పనిచేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి హెచ్ఓడీగా నేటి వరకు పనిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించడంతో వనపర్తి జిల్లా డీఎంహెచ్ఓగా సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఉద్యోగ బాధ్యతల్లో శక్తి వంచన లేకుండా ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

బెల్ట్ షాపులో మద్యం పట్టివేత

రేవల్లి : గోపాల్ పేట్ మండలం ఏదుట్ల గ్రామానికి చెందిన రొయ్యల శంకర్ కిరాణా షాపులో మద్యం విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ వెంకటేశ్వర్లు తనిఖి చేయగా. తనిఖీలో మద్యం 8.5 లిటర్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని మండలంలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

పెబ్బేరు : మండలంలోని తోమాలపల్లి గ్రామానికి చెందిన సంధ్యపాగ నిరంజన్ (28) ఆదివారం మృతి చెందాడు. విషయాన్ని స్థానిక నేతలు మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా రూ.5వేలు ఇచ్చారు. పార్టీ శ్రేణులు రూ.7,500 మొత్తం రూ.12,500 సోమవారం మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పద్మా వెంకటేష్, తోమాలపల్లి సర్పంచ్ అరుణమధు, వనం రాములు యాదవ్, లావణ్య మొగులన్న, వీరస్వామి, కృపాకర్ రెడ్డి, ఆనంద్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం..

తోమాలపల్లిలో మృతుడు నిరంజన్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో మేఘారెడ్డి అందించిన ఐదువేల నగదును గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.



బాలా త్రిపుర సుందరిదేవిగా అమ్మవారు దర్శనం

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరిదేవి రూపంలో దర్శనమిచ్చింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు హోమంలో పాల్గొన్నారు. మహిళలు కుంకుమార్చన చేశారు. బతుకమ్మలు ఆడారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, ధనరాజ్, రాములు, వేణు, నారాయణ, నర్సింహ, జగదీశ్వర్, నాగరాజు, పరమేష్, రమేష్, నవీన్, పాల్గొన్నారు.

ప్రధాని వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయి

◆ కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల



కల్వకుర్తి : ప్రపంచ దేశాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వైపు చూస్తున్నాయని కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. కల్వకుర్తి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర బహిరంగ సభ సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అనేక పథకాల ద్వారా నిధులు కేటాయిస్తే తెలంగాణ ముఖ్యమంత్రి ఆ నిధులు నేనే ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో రెండుసార్లు తక్కువ ఓట్లతో ఆచారి ఓడిపోయారని ఈసారి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే.అరుణ, మాజీ మంత్రి చిత్రంజందాస్, బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి, స్థానిక నాయకులు సండే హరిప్రసాద్, దుర్గాప్రసాద్, కృష్ణగౌడ్, రాఘవేందర్‌గౌడ్, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో శాంతియుత జీవనం సాధ్యం

◆ ప్రజాకవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

తెలకపల్లి : ఆధ్యాత్మికతతో శాంతియుత జీవనం సహకార గుణాలు పెంపొందుతాయని ప్రజాకవి వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని గౌరవరం గ్రామంలో శ్రీ చెన్నదాసు ప్రియ శిష్యుడు గోరటి నరసింహ 16వ ఆరాధన ఉత్సవాలు వారి స్వగృహంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారుడు ప్రముఖ కవి ప్రజా వాగ్గేయకారుడు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఆదివారం రాత్రి వారి తండ్రిగారైన గోరటి నరసింహ ఆరాధన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువులు భక్తిశ్రద్ధలతో భజన సంకీర్తనలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము వరకు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. భజన భక్తి పాటలు, సంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కళాకారులు పాల్గొన్నారు.

గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు

వెల్దండ : వెల్దండ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రెండో రోజు పూరి వజ్రాలింగం, నాగలక్ష్మి, శివ, భాగ్యలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. అంతరం అన్నదానం చేశారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ భూపతి రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు జూలూరి సైదులు, కార్యదర్శి సంతోష్ పాలాది, కోశాధికారి పూరి అనిల్, పూరి వజ్రలింగం, జూలూరి సత్యనారాయణ, పూరి రమేష్, మిరియాల రాజయ్య, ఉప్పు అంజనేయులు, ఆలంపల్లి కృష్ణ, బికమండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా కట్ట శ్రీనివాసులు





కొల్లాపూర్ రూరల్ : 2023లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా కట్ట శ్రీనివాసులు ఎన్నికల బరిలో దిగనున్నారు. కొల్లాపూర్ మండలం పరిధిలోని సోమశిల గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా నేను నా సొంత ఫౌండేషన్ ద్వారా బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, బహుజనుల గౌరవాన్ని పోరాటంగా మార్చుకొని బహుజనుల హక్కులకై నిరంతరం పోరాడుతున్నామన్నారు. దళిత బంధు, దళిత మూడెక రాల భూమి, దళిత ముఖ్యమంత్రి, రైతులకు పంట బీమా, రైతులకు ఉచిత ఎరువులు, రైతులకు గిట్టుబాటు ధర ఇవేవీ ఈ కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కట్ట శ్రీనివాస్ అనుచరులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రాచూర్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



వెల్దండ : మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రాచూర్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నీనీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మండల నాయకులతో కలిసి టోర్నీనీ ప్రారంభించారు. క్రీడాకారులు క్రమశిక్షణతో క్రీడలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గెలుపోటములు సమానంగా స్వీకరించాలని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు మండల కాంగ్రెస్ కార్యాలయం వద్ద సీడబ్ల్యూసీ సభ్యులు వంశీ చంద్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో కల్వకుర్తి, వెల్దండ మండలాలకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోతిలాల్, వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, సర్పంచ్ రామచంద్రయ్య, సురేందర్ రెడ్డి, గునేళ్ళ శ్రీనివాస్, అంజయ్య, వెంకటేష్, జగదీష్, యాదయ్య పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉమా మనోహర్ గౌడ్, రేణుక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో కొల్లాపూర్ గురుకుల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కొల్లాపూర్

వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో గురుకుల విద్యార్థులకు జోనల్ స్థాయి క్రీడ పోటీల్లో కొల్లాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు గెలుపొందినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జోష్ణ సోమవారం తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులు క్యారం అండర్-17 విభాగంలో పూజ ద్వితీయ బహుమతి, కబడ్డీ అండర్-14 విభాగంలో సింధు గ్రూప్ ప్రథమ బహుమతి, చెస్‌లో వైష్ణవి ప్రథమ బహుమతి, షార్ట్ పుట్ నిహారిక సాయి ద్వితీయ బహుమతి, 100, 200, 400, 800, 1500మీటర్ల పరుపు పందెంలో మధుప్రియ ప్రథమ బహుమతి, నందిని 4000మీటర్ల పరువు పందెంలో తృతీయ బహుమతి, లాంగ్ జంప్‌లో మధుప్రియ ద్వితీయ బహుమతి పొందినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ అభినందించారు.

ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకం

◆ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణలో జిల్లా ఎన్నికల అధికారి
◆ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి



నవతెలంగాణ -కందనూలు

జిల్లాలో జరగనున్న 2023 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్, బిజినపల్లి, తాడూరు తెలకపల్లి మండలాల ప్రిసైడింగ్ అధికారు లకు నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికల్లో కొన్ని మార్పులను చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛ గా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కావున ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పూర్తిగా చదివి పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని సంబంధిత ట్రైనింగ్ కేంద్రాల్లోనే వినియోగించుకునేలా ఏర్పాటు చేసిందన్నారు. ఆదేవిధంగా గత ఎన్నికల్లో యం -2 రకానికి చెందిన ఈవీఎం యంత్రాలను ఉపయోగించగా ఈసారి కొన్ని రకాల అక్రిడేషన్లతో యం-3 ఈవీఎం యంత్రాలను వినియోగి స్తుందన్నారు. ప్రిసైడింగ్ అధికారులు ఈవీఎం యంత్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని పారదర్శకంగా అందజేయాలన్నారు. ఈసారి పోలింగ్ శాతాన్ని వెల్లడిం చేందుకు పీఓలకు యాప్‌ను ఇవ్వనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారులు మాత్రమే ఫోన్ వినియోగించుకునే సదుపాయాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని ఫోను సైలెంట్ ఆప్షన్‌లో ఉంచు కోవాలన్నారు. ఇతరులకు ఎవరికి ఫోన్ అనుమతి ఉండదన్నారు. పీఓలు, ఏపీవోలు తమ ఎన్నికల విధుల పట్ల సరేనా అవగాహనతో ఉండాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో, పారదర్శ కంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఎన్నికల నిర్వహణ అధికారిపై ఉంటుందన్నారు. ఎన్నికల విధులకు సన్నద్ధం కావాలి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి అధికారి స్పష్టమైన అవగాహనతో ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని కలెక్టర్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. ఈవీఎం యంత్రాల తరలింపు సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తరలింపు కేంద్రాల్లోని ఈవీఎంల పనితీరును పరిశీలించుకుని తీసుకువెళ్లాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణపై ప్రతి అధికారికి నాలుగు స్థాయిలో శిక్షణ ఉంటుందన్నారు. ఎన్నికల అధికారులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహణ, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్ తదితర విధులు పోలింగ్ రోజున నిర్వహించాల్సిన, నిర్వహించకూడని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నాగర్‌కర్నూల్ మండలానికి చెందిన 110మంది పీఓలకు 101మంది ప్రిసైడింగ్ అధికారులు, బిజినపల్లి మండలానికి చెందిన 86మంది పీఓలకు 78మంది పీఓలు, తాడూరు మండలానికి చెందిన 44మంది పీఓలకు 39మంది పీఓలు, తెలకపల్లి మండలానికి చెందిన 64మంది పీఓలకు 58మంది పీఓలు శిక్షణకు హాజరయ్యారు. నేటి ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా తరగతులకు 304మంది పీఓలకు 276మంది పీఓలు హాజరు కాగా 28మంది పీఓలు గైర్హాజరైనట్లు ట్రైనింగ్ నోడల్ అధికారి నర్సింగరావు తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో శిక్షణ నోడల్ అధికారి డీఆర్‌డీఏ నర్సింగ్ రావు, డీపీఓ కృష్ణ, డీఈఓ గోవిందరాజులు, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్స్ రాజశేఖర్ రావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు మెనూ బడ్జెట్ పెంచాలి

◆ మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి.రమ

నవతెలంగాణ-తెలకపల్లి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 25వేల ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న 55వేల మంది మధ్యాహ్న భోజన కార్మికులకు బడ్జెట్ మెను పెంచాలని, అదేవిధంగా కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి.రమ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని యోగా బిల్డింగ్‌లో నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై రూ.2వేలు పెంచుతున్నట్లు ప్రకటించారు. కానీ సంవత్సరం కాలం గడుస్తున్నా ఇప్పటివరకు పెంచిన వేతనాలు అమలు చేయకపోవడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికుల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిల్లులు అడిగితే పాఠశాల నుంచి వెళ్లిపోండి మీరు వంట చేయకూడదని బెదిరిస్తున్నారని కొత్త వారిని పెట్టుకుంటున్నామంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న మెనూ బడ్జెట్ సరిపోవడం లేదన్నారు.



పైగా కొత్త మెనూ ఫిక్సడు చేస్తూ వెజిటేబుల్ కర్రీ, వెజిటేబుల్ బిర్యాని, వారానికి మూడు కోడి గుడ్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది, అదనంగా బడ్జెట్ కేటాయించకుండా కొత్తగా మెనూ పెట్టడం సాధ్యం కాదని కొత్త మెనూ ప్రకారం బడ్జెట్ కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఉదయం పూట రాగిజావ పెట్టాలని, అదేవిధంగా అల్పాహారం దసరా నుంచి అమలు చేస్తానని చెప్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇస్తున్న బడ్జెట్ ఏమాత్రం పెంచకుండా వెంటనే బడ్జెట్ పెంచాలన్నారు. జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలను ఏరియర్స్ తో సహా చెల్లించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, కొత్త మెనూ సవరించాలన్నారు. అదేవిధంగా భోజన నిర్వహణకు అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించరాదని గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీ మీద ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల కాటన్ యూనిఫామ్ బట్టలు ఇవ్వాలన్నారు. సామాజిక భద్రత కల్పించాలని, ఈఎస్‌ఐ పిఎఫ్ అమలు చేయాలన్నారు. వంట గదులు నిర్మించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బాలస్వామి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాస్ లక్ష్మణ్, ఐకేపీ వివోఎలా సంఘం రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్, విజయ గౌడ్, తెలకపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు ఇతరని ప్రశాంతి, పద్మ, నిర్మల, కళావతి, నాగమణి, నిర్మల, జావేద, అలివేల, విజయలక్ష్మి, అలివేలమ్మ, చిట్టెమ్మ, గౌరమ్మ, భాగ్యమ్మ, లక్ష్మి, వెంకటమ్మ, నరసమ్మ, అనురాధ, కృష్ణవేణి, మంగమ్మ, శశికళ, అరుణ పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రజల జీవన విధానం అంచనా వేయాలి : కలెక్టర్



నవతెలంగాణ -కందనూలు

గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన విధానం, ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలపై అధ్యయనం చేయాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వ ఏఎస్‌ఓలకు సూచించారు. సోమవారం 25మంది కేంద్ర ప్రభుత్వ సర్వీసుల నుండి శిక్షణ నిమిత్తం నాగర్‌కర్నూలు జిల్లాకు వచ్చిన ఏఎస్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎస్‌ఓలు 5రోజుల పర్యటనలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాల న్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన విధానం, వారి ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయో అంచనా వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు ఎలా ఉన్నాయో, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, వాటన్నిటిని డేటా రూపంలో సేకరించా లన్నారు. ప్రతి గ్రామంలో హరితహారం కింద నర్సరీలను ఏర్పాటు చేశామన్నారు. స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, ప్రతి గ్రామానికి ట్రాక్టర్, డంపింగ్ యార్డ్ వంటివి ఏర్పాటు చేశామన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎలా ఉన్నాయో చూడాలని తెలిపారు. ముఖ్యంగా త్రాగునీటి కల్పనకు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయాలని కోరారు. గ్రామస్థాయిలో సుమారు 40 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వారం దరితో అన్ని వివరాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు. శిక్షణ నిమిత్తం వచ్చిన ఏఎస్‌ఓలకు ఐదు గ్రూపులుగా విభజించి నాగర్‌కర్నూల్, తాడూర్, తెలకపల్లి, కల్వకుర్తి నాలుగు మండలాలను కేటాయించి ఒక్కో మండలంలోని నల్లవెల్లి, తాడూరు, వేపూరు, రామ్‌రెడ్డిపల్లి, తాళ్లపల్లి గ్రామాలు కేటాయించామ ని, ఒక ఇన్చార్జ్ అధికారితో పాటు, వారికి అవసరమైన సమాచారం ఇస్తామని కలెక్టర్ తెలిపారు. నేటి నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు ఐదు రోజుల పాటు గ్రామీణ ప్రాంత ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఢిల్లీ కేంద్ర సచివాలయానికి సంబంధించిన అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు గ్రామీణ ప్రాంత అధ్యయనంలో పాల్గొన్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణా, మహబూబ్‌నగర్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జ్ గోపాల్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు ఉన్నారు.

ఫార్మసీ చట్టం అమలుతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

◆ తెలంగాణ ఫార్మా సొసైటి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.కుమార్,

తిమ్మజిపేట : ఫార్మసీ చట్టం అమలుతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధ్యమని తెలంగాణ ఫార్మా సొసైటి రాష్ట్ర ఉపద్యక్షుడు డి.కుమార్, సీనియర్ ఫార్మసీస్ట్ బాలరాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిలక్కు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కౌన్సిల్ ఎన్నికలు మొదటిసారి జరుగుతున్నాయి. కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఏ.సంజయ్ రెడ్డి, డి.కుమార్ ప్యానెల్ అభ్యర్థులు తిమ్మజిపేటలో సోమవారం ఫార్మసీస్ట్‌లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ ఫార్మసీ చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తే ఫార్మ విద్యార్థులకి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రతి ఫార్మసీ విద్యార్థులకి ఉద్యోగ అవకాశాలు సమకూరుతాయన్నారు. ఎ.సంజయ్ రెడ్డి, కుమార్ పానెల్ సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఫార్మసీస్ట్‌లను కోరారు. తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ నీ ఏర్పాటు చేయటానికి తెలంగాణ ఫార్మా సొసైటి ఆధ్వర్యంలో రాష్ట్రంలోనీ మంత్రులు, శాసనసభ్యుల సహకారంతో గుంటూరులోని ఫార్మసీ కౌన్సిల్‌ను హైదరాబాద్‌కు తీసుకురాగలిగామని ఇందు కోసం ముఖ్యమంత్రిని కలిసి కోరగానే కౌన్సిలు ఏర్పాటు చేశారన్నారు. కౌన్సిల్ ఎన్నికల్లో తమ ప్యానెల్ సభ్యులు అకుల సంజయ్ రెడ్డి క్రమ సంఖ్య 3, కుమార్ 36, కుంచెం మహాలక్ష్మి 37, పి.సందీప్ కుమార్ 58, ఆర్.సురేశ్ ఆనంద్ 63, ఉప్పు భాస్కర్ రావును 75 గెలిపిస్తే ఫార్మసీ షాపుల్లో ఫార్మసిస్టులకు కనీస వేతనం రూ.30వేలు, 5లక్షల సహాయం ఫార్మ్‌డి అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు, ఇండస్ట్రియల్ ఫార్మసిస్ట్‌లకు సమాన పనికి సమన వేతనం ఆరోగ్య కార్డులు, మహిళా ఫార్మసిస్ట్‌లకు ఉపాధి అవకాశాలు ఆరోగ్య శాఖలోనీ 104, ఆర్‌బీఎస్‌కే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఫార్మసీస్ట్‌లకు ప్రభుత్వం మీద ఒత్తిడీ తెచ్చి రెగ్యులర్ చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఫార్మసీస్ట్‌లు పాల్గొన్నారు.





అంబగిరిలో బెల్లం కూడా ధ్వంసం

బల్మూరు : మండల పరిధిలోని అంబగిరి గ్రామంలో 800 లీటర్ల నల్ల బెల్లం కొట్టాను ఎక్సైజ్ అధికారులు దొంగలు చేశారు. గ్రామంలోని ఒక వ్యవసాయ పొలంలో బెల్లం ఉంటాను నటుసార కార్చేందుకు ఏర్పాటు చేయగా పక్క సమాచార మేరకు అధికారులు దయచేసి తెలిపారు.

వికలాంగుల క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా రాజశేఖర్



కందనూలు : వికలాంగుల క్రమశిక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖ ర్‌ను యమించినట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్ తెలిపారు. హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం హరిత ప్లాజా హోటల్‌లో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కౌన్సిల్ బాడీ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ధైన్యంపల్లి మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించారు. వికలాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారి సామాజికంగా, ఆర్థికంగా బలోపేతానికి కృషి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి సంపూర్ణంగా బలపరుస్తూ రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త దస్తగిరి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్టేట్ కౌన్సిల్ బాడీ ఆమోదించింది. సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా వికలాంగులు నాయకులు వెంకటయ్య, గట్టు రఘునందన్ రెడ్డి, రామ్మోహన్, ఇంతియాజ్, బాలీశ్వరయ్య, రామస్వామి, పద్మయ్య, అంజి, భాస్కర్ పాల్గొన్నారు.

ఎన్నికల శంఖారావాన్ని మోగించిన ఎమ్మెల్యే



నారాయణపేటటౌన్ : నారాయణపేట నియోజకవర్గంలోని దామరగిద్ద మండలంలోని క్యాతన్ పల్లి వీర భద్రేశ్వర స్వామి సన్నిధిలో సోమవారం నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని మహా బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి నుంచి కొయిల్ కొండ మండలం, మరికల్ మండలం, ధన్వాడ మండలం మీదుగా నారాయణ పేట జిల్లా కేంద్రానికి చేరుకొని సత్యనారాయణ చౌరస్తాలో బహిరంగ సభలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శంకర్ లింగేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే.



ఊట్కూర్ : మండలంలోని ఇడ్లూరు శంకర్ లింగేశ్వర స్వామి వారిని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి , మండలంలో వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చేతులకు తాళ్లతో బిగించుకొని నిరసన

నవతెలంగాణ-నారాయణపేటటౌన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా నారాలోకేష్ పిలుపు మేరకు.. ఇంట్లో చేతులకు సంకెళ్ల మాదిరి తాడు కట్టుకొని నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాములు యాదవ్ నిరసన తెలిపారు.

మీడియా సెంటర్ ఏర్పాటు



జోగులాంబ గద్వాల : రాష్ట్ర శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని రూమ్ నెం.జి-45 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడి యాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటివి సకాలంలో ఆమోదిస్తూ, మంజూరు చేయాలని సూచించారు. షాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని అన్నా రు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, సంక్షిప్త సందేశాలు, తదితర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీ ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టుల పై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడా నికి మీడియా పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, జిల్లా పౌర సంబంధాల అధికారిణి చెన్నమ్మ,కృష్ణ రెడ్డి, ఎం సీ ఎం సీ కమిటీ సభ్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ కంట్రోల్ రూమ్ పరిశీలన



జోగులాంబ గద్వాల : తెలంగాణ శాసనసభ ఎన్నికలు - 2023 కు సంబంధించి ఫిర్యాదుల కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సోమ వారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. ఓటరు కంట్రోల్ రూ మ్‌ను పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జిల్లాలో జరగనున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులకు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం కలెక్టరేట్‌లో ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 1950 ,24 ఎక్స్7 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కంట్రోల్ రూమ్ లో (24) గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, పోలింగ్ స్టేషన్ల నెంబర్‌లు ఉండాలని , రిజిష్టర్ ఏర్పాటు చేసి వచ్చిన ఫిర్యాదులను రికార్డ్ చేస్తూ నమోదు చేయాలనీ నోడల్ అధికారిని ఆదేశించారు. జిల్లా ప్రజలు తెలంగాణ శాసనసభ ఎన్నికలు- 2023 కు సంబంధించి ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిక



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం గద్వాల మండలంలోని చెనుగొనిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు కృష్టారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివారెడ్డి, దేవేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి వీరితో 100మంది పైగా సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు, దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, కార్యక్రమాలు ఈ 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, బీఆర్ఎస్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఒక సారి సీఎం కేసీఆర్ ని, తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీలో చేరిన వారిలో కళ్యాణ్ , రవి, పర్ష , సురేష్, బీముడు, పాండు, ప్రవీణ్ శ్రీకాంత్ మహేష్, శివ ఇమ్రాన్ కళ్యాణ్ మంజునాథ్ శివ శీను హేమంతు ప్రవీణ్, గణేష్ నాగేంద్ర వెంకటేష్ శివ కిషోర్ జయన్న, అశోక్, నాగన్న డబ్బా రాములు ఈదన్న భాస్కర్ వెంకటన్న మేస్త్రి శివ డ్రైవర్ రాముడు వీరన్న పంపూర్ణ ఆచారి దాసరి శీను, మైబు హరిబాబు అరుణ్ రాజు ఫయాజ్ , కార్తీక్ సోహెల్ మహేష్ నరేష్ నజీర్ శాలం సాయిరాం పరశురాముడు శీను మళ్లీ తిరుపతి నవీన్ రాజు వెంకటేష్ పురుషోత్తం శివ జయన్న అంజి లక్ష్మణ్ నరేష్ వెంకటేష్ పాపి ప్రకాష్ నాగేష్ యాదగిరి అశోక్ నరసింహ మురారి లక్ష్మణ్ శాలు ,సమీర్ నరసింహ ఇమ్రాన్ పరుశు రాముడు ,నరేష్ విష్ణ ప్రశాంత్ రాములు హనుమంతు నర్సింహులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య , వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు రమేష్ నాయుడు, సత్యారెడ్డి , విక్రమ్ సింహరెడ్డి, మహేశ్వర్ రెడ్డి సూరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ :గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం ధరూర్ మండలానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గార్ల పాడు ఎంపీటీసీ రఘు, ఖమ్మం పాడు సర్పంచ్ పార్వతి, మాజీ ఎంపీటీసీ తెలుగు ఆంజనేయులు ,మాజీ సర్పంచ్ ఆంజనేయులు వార్డ్ నెంబర్ నక్క పరశురాముడు వార్డు నెంబర్ కుమ్మరి గోపాల్ బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ల సీనియర్ నాయకులు, ఆంజనేయులు, వెంకటేశ్వర్ రెడ్డి మహానంది రెడ్డి కమ్మరి రమేష్, పూజారి గోపాల్ మల్లేష్ బోయ రామన్న, కావాలి ఆంజనేయులు కురువ శ్రీనివాసులు ,హరిజన దౌలన్న కుమ్మరి వీరేష్ వడ్డె శీను, మున్నూరు అంజి , కృష్ణ , నక్క దేవన్న, కుమ్మరి తిరుపతి , చాకలి వెంకటన్న , గడ్డం రవి, శివ ,రాజు, మహానంది, జింగిలప్ప వీరితో పాటు దాదాపుగా 150 మంది బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గట్టు : మండలంలోని మాచర్లలో కురువ గోడ్లి నర్సప్ప అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గద్వాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్ మృత దేహానికీ పూలమాల వేసి ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు గద్వాల వీరేష్ బాబు, జెంగిటి వెంకటన్న , కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశించారు. సోమవారం సమావేశపు హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా వాణిలో వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ధరణి సమస్యలపై, వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య పించన్లపై మొత్తం72 ఫిర్యాదులు అందాయని , ఈ దరఖాస్తులను సంబంధిత అధి కారులకు అందజేసి, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను జిల్లా అధికారులు సంబంధిత మండలాల తహసీల్దార్లు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాస్ తో పాటు ఎస్ డీసీ సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- అన్ని వర్గాలకు ప్రాధాన్యతగా.. బీఆర్ఎస్ మేనిఫెస్టో
- సీఎం కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా
- ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



నవతెలంగణ - ధరూర్

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని చింతరేవుల, వామన్‌పల్లి, నర్సన్‌దొడ్డి, ధ్యాగదొడ్డి, మాల్ దొడ్డి వామన్ పల్లి, మీర్జాపురం తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే సతీమణి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ.. కారు మనదే.. సర్కారు మనదే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎలాంటి మధ్యవర్తి లేకుండా పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్‌ని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించిన పథకాలతో పాటు ప్రకటించని ఎన్నో పథకాలను కూడా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేశారన్నారు. రైతులు, మహిళలు, యువత, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత కల్పిస్తూ ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలను రెట్టింపు చేస్తూ మేనిఫెస్టో బీఆర్ఎస్ పార్టీ మరొక్కసారి అధికారంలో వచ్చిన వెంటనే చెప్పిన పథకాలను వెంటనే దశలవారీగా అమలు చేస్తుందని అన్నారు. నవంబర్ 30 న జరగబోయే అసెంబ్లీ ఎన్నిక ల్లో సీఎం కేసీఆర్‌ని , గద్వాల ఎమ్మెల్యే ని మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. ముందుగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బతుకమ్మ సంబురాలలో భాగంగా మహిళలతో కలిసి బతుకమ్మను ఎత్తుకున్న కారు గుర్తుకు ఓటేద్దాం ఎమ్మెల్యేని గెలిపిద్దాం అని నినదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు రఘువరన్‌రెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సర్పంచులు, శిల్ప ప్రభాకర్ గౌడ్, శివారెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీని యర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సర్వారెడ్డి, భీమ్ రెడ్డి, డీ.ఆర్ శ్రీధర్, ప్రభాకర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, విజయ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, రంగస్వామి ఆనంద్ రెడ్డి, రఘు రెడ్డి, రఘునాథ్ రెడ్డి, హనుమంతు రెడ్డి, ఈశ్వర్, మహిళా నాయకురాలు రాధా, రాధమ్మ, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు సంగీత, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షులు జాంపల్లి భరత సింహారెడ్డి, కృష్టారెడ్డి, నాయకులు, కార్యకర్తలు,యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికీ కృష్ణన్న..

గట్టు : ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా మండలంలోని గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి ముందుగా ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ కృష్ణన్న ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు బండ్లసాయి సాకేత్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, రైతులు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితి ?15 లక్షలకు పెంపుసౌభాగ్యలక్ష్మీ పథకం కింద అర్హులైన పేద మహిళలకు ప్రతి నెల రూ.3వేల చొప్పున భృతిఅర్హులైన పేదలతో పాటు అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టులకు రూ.400కే గ్యాస్ సిలిండర్ తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ జే.విజయ్ కుమార్, సింగల్ పండు చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు, సర్పంచ్ శంకరమ్మ తిమ్మప్ప , ఉపసర్పంచ్ ఫర్జానా ఇమాములే,గట్టు మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బల్గేరా రామకృష్ణ నాయుడు, వెంకటేష్ గౌడ , మహానంద రెడ్డి, కంసాలి హరి, నారాయణ, వెంకటన్న గౌడ్,బస్సు నర్సింహులు, చాకలి నరసింహులు, కృష్ణమూర్తి, ఖాజా, హుస్సేన్, గోవిందు, శ్రీరాము, నాగన్న, లిం గన్న , మధు, సిద్దు, తిమ్మప్ప,గట్టు మండల యూత్ అధ్యక్షులు సంతోష్ , కార్యకర్తలు, మహిళలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్ పర్సన్ సరిత



ధరూర్ : ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్ పర్సన్ సరిత అన్నారు. తిరగబడదాం-తరిమికోడదాంకార్యక్రమంలో భాగంగా సోమవారం గద్వాల నియోజకవర్గం కేటి దొడ్డి మండలంలోని చింతలకుంట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కాంగ్రెస్ పార్టీ హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పింఛన్లు, ఉద్యోగ అవకాశాలు తదితర సంక్షేమాలు పథకాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్టారెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖరరెడ్డి, పూడూరు ఈశ్వర్ , శ్రీకాంత్ రెడ్డి, లత్తిపురం వెంకట రామ్ రెడ్డి,గట్టుకృష్ణమూర్తి, సత్యానారాయణ, ఎండి గౌస్, తిమ్మారెడ్డి, మహానంది, పద్మారెడ్డి, శేషాద్రి, శ్రీనివాసులు, జనార్ధన్, జంబయ్య, సాయన్న, మల్లేష్, వెంకటేష్,పెద్ద కుర్వా, ఊరభై వీరన్న,అద్దాల నరసింహులు, మీసాల దుబ్బన, భీమేష్ మహేశ్, మల్లేష్, వీరన్న ,రాఘవేంద్ర రెడ్డి,బీముడు,పాపి రెడ్డి, తిరుపతి, గోవిందు, గురుపద , జంగిలప్ప, శ్యామ్ సుందర్, విజయేంద్ర, వీరేస్,పంచికల పాడు వీరేష్ , రమేష్, రాము, శ్రీను,రవి,రమేశ్, మోయిన్, వెంకటేష్, రంగస్వామి, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.. గ్రామ మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పల్లె పల్లెకు కాంగ్రెస్ ..

గద్వాల నియోజకవర్గం గద్వాల మండలంలోని ముల్కలపల్లి, తుర్కోనిపల్లి, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితమ్మ పల్లె పల్లె ప్రచార కార్యక్రమంలో భాగంగా అభ్యర్థి సరితమ్మ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు ఇప్పటి వరకు అభివృద్ధి చేయలేదని, ప్రజలను మభ్యపెట్టేందుకు మళ్లీ గ్రామాలకు వస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దన్నారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం..ప్రతీ ఇంటా సౌభాగ్యం. కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.. వృద్దులకు,వితంతువులకు,వికలాంగులకు, చేనేత,కల్లుగీత కార్మికులకు చేయూతగా 4 వేల రూపాయలు, రైతులకు ఒకేసారి 2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటికి 5 లక్షలు,రైతు బంధు క్రింద ఏటా ఎకరానికి 15 వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తామన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్టారెడ్డి,తుర్కోనిపల్లి సర్పంచ్ గీత,ఎంపిటీసి అయ్యన్న,ఉప సర్పంచ్ దేవేందరమ్మ, శ్రీనివాస్ గౌడ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,శ్రీనివాస్ రెడ్డి,పూడూర్ ఈశ్వర్, కౌన్సిలర్ శరద సురేష్, త్రిపల్,జగదీష్ గౌడ్, మహబూబ్ సాబ్,నాగరాజు, హైలన్న, రాముడు, బజారన్న, డబ్బావెంకటన్న, బోజ్జన్న,లక్ష్మీ, పద్మ, శ్రీకాంత్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో భారీగా చేరికలు..

మండలంలోని కోతులగిద్ద గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాల జమ్మన్న, ఈడిగ రంగస్వామిలతో పాటు 70 మంది గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని రేవులపల్లి (డ్యాం) గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, యూత్ సభ్యులు 50 మంది చేరారు. గద్వాల మండలంలోని మేళ్లచెరువు, మదనపల్లి, తుర్కోనిపల్లి గ్రామా లకు చెందిన వార్డ్ సభ్యుడు . గుడికడి లక్ష్మీ, శ్రీకాంత్, బోజ్జన్నప్రభుదాసు, పరంజ్యోతి,శాంతి రాజు, మెకానిక్ రాజు కాంగ్రెస్‌లో చేరారు. అలాగే మర్లబీడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బంట్రోత్ వీరన్న, మాజీ ఎంపిటీసి రోశన్న తో పాటు 100 మంది గద్వాల నియోజకవర్గ ఎమ్మె ల్యే అభ్యర్థి సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేటీదొడ్డి మండలంలోని ఇర్కిచేడ్ తండాకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, యూత్ ‸ ్భ్యులు వందమంది చేరారు. కుర్వపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు కృష్ణమూర్తి, వెంకటన్న, కుంటన్న, కాంట్రాక్టర్ శ్రీను 100 మంది కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు.. ఆయా కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్టారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖరరెడ్డి, మహాన ందిరెడ్డి, తిమ్మరెడ్డి, ఆంజనేయులు, రాఘ వేంద్రరెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్టారెడ్డి,శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి, మహానంది రెడ్డి, తిమ్మరెడ్డి, ఆంజనేయులు, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విశ్వరూప మహా పాదయాత్ర

గట్టు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేపడుతున్న మాదిగ విశ్వరూప మహా పాదయాత్ర సోమవారం పదవరోజు గుడికానిపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్రలో జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ , ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్నలతో పాటు అయిజ మండలం పులికల్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయ కులు బండారి విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పాదయాత్ర హైదరాబాద్ చేరేవరకు మందకృష్ణ మాదిగ అడుగులో అడుగు వేస్తూ.. పాదయాత్ర ముగింపు వరకు పాల్గొంటామని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీక రణ బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి తీర్మానించాలని డిమాండ్ చేశారు.





రుణ మాఫీ చేయాలని.. కలెక్టర్‌కు వినతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండలం లింగనవాయి గ్రామ రైతులు తెలంగాణ రైతు సంఘం జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. లింగనవాయి, గ్రామ రైతులకు ఇంతవరకు లక్ష రూపాయల రుణ మాఫీ పథకం వర్తించలేదని, గతంలో మంత్రి, ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందించిన ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి రైతులకు లబ్ది చేకూరే విధంగా చూడాలని రైతులు కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న, రైతులు చిన్న తిప్పన్న, కె.స్వాములు,కె.సుదాకర్, వెంకటరాముడు, సీ.భూశన్న. ఓబులేశు, గౌండ కృష్ణ, చిన్న నాగన్న, డిష్ వేంకటేశ్వర్లు, వడ్ల రవికుమార్, అడ్డాకుల సంపత్ కుమార్‌లు పాల్గొన్నారు.

ఆడపిల్లను చదువనిద్దాం , ఎదగనిద్దాం

- ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద



గట్టు : ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తిరొక్క పూలతో అలంకరించి బతుకమ్మలను అలంకరించారు. ఆట, పాట, కోలాట దరువుతో చూపరులను బతుకమ్మ సంబురాలు ఆకట్టుకోంది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నర్మద మాట్లాడుతూ ఆనాటి నుంచి ఈనాటి వరకు మహిళల కోసం నిరంతరం అలుపు లేని పోరాటం చేస్తున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం దేశవ్యాప్తంగా హత్యలు హత్యాచారాలు ప్రేమోన్మాద దాడులను ఖండిస్తూ ప్రజల గుండెల్లో ప్రశ్నించే గొంతుకగా నిలబడ్డ ఐద్వా సంఘం తరపున గద్వాల జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాధ, జయమ్మ, శాంతమ్మ, సుజాత, లక్ష్మి, బజారమ్మ జయమ్మ పాల్గొన్నారు.

మద్యం పట్టివేత



అలంపూర్ : అలంపూర్ పట్టణం తుంగభద్రా బ్రిడ్జిపై సోమవారం ద్విచక్ర వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా రూ.80 వేల 570 ల విలువచేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. బెల్ట్ షాపు ద్వారా మద్యాన్ని విక్రయించేందుకు మద్యాన్ని తరలిస్తున్న ఈ రవికుమార్ గౌడ్, బోయ రవి అనే వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.